పురాతన శివాలయానికి యువతరం క్లబ్ చేయూత

శివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 26 : పురాతన శివాలయానికి యువతరం క్లబ్ చేయూతనందించింది. మండలంలోని వేములపల్లి గ్రామంలోని పురాతన శివాలయాన్ని పట్టించుకునే వారు లేక దీప, దూప నైవేద్యానికి దూరమైంది. దీంతో పరమ శివునికి యువతరం క్లబ్ సభ్యులు పరిసరాలను శుభ్రం చేసి చలువ పందిళ్లు, ఆలయం భాగంలో టైల్స్ వేసి ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి రోజు భక్తులకు దేదీప్యమానంగా శివుని దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బెల్లంకొండ మాధవీశ్యాం సుందర్‌రెడ్డి మాట్లాడాతూ పేదల దేవుడిగా పిలవబడే రాజన్నకు గుడి లేకపోవడంతో శివరాత్రి సమయంలో యువతరం యూత్ అసోషియేషన్ కమిటీ సభ్యులు ముందుకు వచ్చి ఏర్పాట్లు చేయడం అభినందియమన్నారు. దైవకార్యాన్ని చేపట్టిన యూత్ కమిటీ సభ్యులు గంట హేమంత్‌రెడ్డి, జీ రాజేశ్, పీ విజయ్, ఎస్ వెంకటేశ్, ఈ విష్ణు, బీ అఖిల్, జీ నిఖిల్, ఎం వంశీ, పీ రాజు, వై ప్రవీణ్, వీ పవన్, టీ తిరుపతి ఎండీ ఆదం, టీ శ్రీధర్, జీ రాజ్‌కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు.

విజేత జట్టుకు నగదు, షీల్డ్ అందజేస్తున్న ఎస్సై రాజ్‌కుమార్

వాలీబాల్ విజేత పూసూరు జట్టు

వాజేడు, ఫిబ్రవరి 26 : మండలకేంద్రంలోని నాగారం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ పోటీల్లో పూసూరు జట్టు విజేతగా నిలిచింది. బుధవారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో పూసూరు, వాజేడు జట్లు తలపడగా వాజేడుపై పూసూరు జట్టు విజయం సాధించి విజేతగా నిలిచింది. ఎస్సై ఎన్ రాజ్‌కుమార్ నగదు బహుమతి, షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, జగన్నాథరాజు, ఆదినారాయణ, వాసు, గ్రామస్తులు ఆలం సీతాలు పాల్గొన్నారు.

DIVORCE NOTICE

It is Informed in General to all Concerned and in particular to **Smt. Shaik Asma Tabassum W/o. Mirza Fayaz Baig, D/o. Sk Jahangeer Pasha**, Age : 30 Yrs, R/o. H.No: 1-181, Ramachandrapuram Village, Mulugu Mandal, Dist Mulugu, that due to Noncooperation, misunderstandings and inconvenience caused our Clinet Mirza Fayaz Biag, S/o. Rahman Baig, R/o. H.No: 1-109, Ramachandrapuram Village, Mulugu Mandal, Dist. Mulugu who is presently Residing in Dubai has already Pronounced divorce to you as Talaq-e-Baieen by uttering Twice Talaq Openly before two Respectable Witnesses in two Different spells i.e., first Talaq on **12-10-2024** and sent the same to you from Dubai through Registered post to your address and the Same was retuned unserved to my Clinet as you Refused to receive and acknowledge the same and thereafter waiting for a period of more than a month my clinet has pronounced second Talaq on **16-12-2024** and the same was sent to you from Dubai through post to your address and you have failed to receive the same and the same was returned unserved to my client as refused by addressee and thus Discarded you from the marital clutches and the same was intimated to you on your address but you refused to receive the same, as such being intimated through this paper publication, and you are no more wife of my clinet as you have been divorced as per Muslim law and law in force and collect your iddat period maintenance amount from your father-in-law and you are at liberty to perform your another marriage after completion of iddat period. Therefore this publication is made intimating the divorce already pronounced.

Date : 26-02-2025

Sd/- MOHAMMED ABDUL ALLEM,
Md. MUDASSIR AHMED QAYUMI
Md. MUZAKKIR AHMED QAYUMI
Advocate's
H.No: 15-5-45, Papaiahpet, Warangal.
Pin Code: 506 002,
Cell.No: 9849618710, 9849017732
9030236144

పాము కాటుతో చిన్నారి మృతి

కీర్తన(ఫైల్)

చిట్యాల, ఫిబ్రవరి 26 : పాము కాటుకు గురై ఓ చిన్నారి మృతి చెందిన ఘటన జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామంలో జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కిన్నెర శిరీష – రాజు దంపతులు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె కిన్నెర కీర్తన(07) ఉన్నారు. కాగా కుటుంబ సమేతంగా ఇంట్లో మంగళవారం అర్ధరాత్రి కింద నిద్రిస్తుండగా చేతివేళ్లకి ఏదో కుట్టిందని నాన్న రాజుకు చెప్పింది. ఇంట్లో గాలించగా కట్లపాము కాటువేసినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన అర్ధరాత్రి ఒంటి గంటకు చిట్యాల సివిల్ దవాఖానకు తరలించారు. వైద్యుల సూచనల మేరకు భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున సుమారు 4గంటలకు చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న ఆడపిల్ల కళ్లముందే కానరాని లోకానికి వెళ్లడంతో కుటుంబంలో విషాదచాఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED

jobs Apply Now!

★ లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వెంకటాపూర్ : రామప్పలో పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న మంత్రి సీతక్క, శ్రీకాళేశ్వరముక్తీశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు తెస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

కాళేశ్వరంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

- ఘనంగా మహాశివరాత్రి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ఏర్పాట్లు చేసిన అధికారులు

వెంకటాపూర్ : రామప్పలో పూజలు చేస్తున్న భక్తులు

గణపురం : కోటగుళ్లలో బారులుతీరిన భక్తులు

ములుగురూరల్/కృష్ణ కాలనీ/మహదేవపూర్ (కాళేశ్వరం)/ వెంకటాపూర్/గణపురం, ఫిబ్రవరి 26 : మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ప్రజలు ఉపవాస దీక్షలు చేపట్టి, జాగరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తుల శివనామ స్మరణతో మార్మోగాయి. శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు జాగరణ చేపట్టిన సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు ఏర్పాటు చేశారు.

భక్తులతో కిక్కిరిసిన రామప్ప

వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయం బుధవారం శివరాత్రి సందర్భంగా భక్తులతో కిక్కిరిసింది. అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్‌లు శ్రీరామలింగేశ్వర స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు, అభిషేకాలు చేశారు. కాగా, భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయంలో తోపులాడుకొని కింద పడ్డారు. తోపులాటలో ఇద్దరు, ముగ్గురు సొమ్మసిల్లగా వైద్యసిబ్బంది వచ్చి వైద్యం అందించారు. ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో శివపార్వతుల కల్యాణాన్ని వేదపండితులు, ఆలయ అర్చకులు ఘనంగా జరిపించారు. భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి కల్యాణ ఘట్టాన్ని కనులారా తిలకించి తరించారు. కల్యాణంలో మంత్రి సీతక్క, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్, కాకతీయ హెరిటేజ్ సభ్యులు పాపారావు పాల్గొన్నారు.

సందర్శించిన ప్రముఖులు..

శివరాత్రి సందర్భంగా రామప్ప ఆలయాన్ని అదనపు కలెక్టర్ ఎం సంపత్‌రావు, ఆర్డీవో వెంకటేశ్, మాజీ ఎంపీ సర్వే సత్యనారాయణ, పలువురు అధికారులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వారికి అర్చకులు తీర్థప్రసాదాలు అందించి, స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించారు. ములుగు ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీ రవీందర్, సీఐలు, 8మంది ఎస్సైలు, 300 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

శ్రీకాళేశ్వరముక్తీశ్వర ఆలయంలో..

మహదేవపూర్ మండలంలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళేశ్వరముక్తీశ్వర ఆలయంలో బుధవారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నలు మూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు చేశారు. ఆలయ అనుబంధ దేవాలయాల్లో దర్శించుకుని పూజలు చేశారు. భక్తుల శివనామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగిపోయాయి. ఆలయ ఆవరణలో శివపార్వతుల కల్యాణ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ తరుపున స్వామి వారికి కలెక్టర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. కలెక్టర్ రాహుల్‌శర్మ దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి వేళలో శివరాత్రి జాగరణ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో మహేశ్, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు. కాగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, జగిత్యాల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కు రాకేశ్, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, వెన్నంపల్లి మహేశ్, బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.

భక్తులతో కిక్కిరిసిన కోటగుళ్లు..

గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లలో బుధవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పాల్గొని పూజలు చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, పలువురు అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల అర్చకులు గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి స్వామివారికి రుద్రాభిషేకం, మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8గంటలకు శివకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. జాగరణ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎస్సై రేఖఅశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. బుద్ధారంలోని శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర ఆలయం శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి ఆలయ ధర్మకర్త, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, పద్మ దంపతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పూజలు..

టేకుమట్ల/మొగుళ్లపల్లి : టేకుమట్ల మండలంలోని వెలిశాలలో శివపార్వతులు కల్యాణం, బూర్నపల్లి గుట్టపై మల్లన్న పట్నాలు, అఖండ జ్యోతి ప్రజ్వలన, అన్నదాన కార్యక్రమాలకు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి చెన్నకేశవ దేవాలయంలో, పిడిసిల్ల శివాలయంలో, మండల కేంద్రంలోని సాంబమూర్తి, పెద్దమ్మ తల్లి దేవాలయాల్లో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ప్రత్యేక పూజలు చేశారు.

టేకుమట్ల : బూర్నపల్లి గట్టుమల్లన్న గుట్టపై పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

ధైవదర్శనానికి వెళ్తూ .. అనంత లోకాలకు

- అన్నారం క్రాస్ సమీపంలో అదుపుతప్పి కిందపడ్డ బైక్
- భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు
- పండుగ పూట విషాదం

మహదేవపూర్(కాళేశ్వరం), ఫిబ్రవరి 26 : బైక్ అదుపుతప్పి పడిపోయి ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని అన్నారం క్రాస్ రోడ్డు సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మండలం జంగేడు గ్రామానికి చెందిన సమ్మెట సమ్మయ్య, భార్య భాగ్యతో కలిసి శివరాత్రి నేపథ్యంలో కాళేశ్వరముక్తీశ్వర క్షేత్రానికి బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని అన్నారం సమీపంలోని ప్రధాన రహదారి మూల మలుపుపై బైక్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న సమ్మయ్యకు తీవ్ర గాయాలు కాగా, భార్య భాగ్య తలకు తీవ్ర గాయాలై మృతి చెందింది. సమ్మయ్యను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పండుగ రోజు రోడ్డు ప్రమాదంలో భాగ్య మృతి చెందడంతో స్వగ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

పోగొట్టుకున్న బ్యాగ్, ట్యాబ్‌ను తిరిగి ప్రయాణికురాలికి అప్పగిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

మానవత్వాన్ని చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

బస్‌లో పోగొట్టుకున్న బ్యాగ్, ట్యాబ్ అప్పగింత

మహదేవపూర్(కాళేశ్వరం), ఫిబ్రవరి 26 : మండలంలోని కాళేశ్వరంలో ఆర్టీసీ సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం కాళేశ్వరముక్తీశ్వర క్షేత్రానికి మహాశివరాత్రి వేడుకలకు వచ్చిన ఓ భక్తురాలు బ్యాగ్, ట్యాబ్‌ను భూపాలపల్లి డిపో ఆర్టీసీ బస్‌లో పోగొట్టుకుంది. విషయాన్ని బాధిత మహిళ ఆర్టీసీ సిబ్బందికి తెలుపగా ఆ బ్యాగ్, ట్యాబ్‌ను కండక్టర్ సీహెచ్ బాలు బస్‌లో గుర్తించి కాళేశ్వరం బస్‌స్టాండ్‌లో అందజేశారు. కండక్టర్, కంట్రోలర్ కే గంభీర్‌రెడ్డి భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందు సమక్షంలో సదరు ప్రమాణికురాలికి అప్పగించారు. ఆర్టీసీ సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

కన్నాయిగూడెం : బాండ్ మొక్కజొన్న పేరుతో నాసిరకం విత్తనాలను రైతులను అందించిన కంపెనీలు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రత్నం రాజేందర్ అన్నారు. బుధవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మక్కజొన్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంజేందర్ మాట్లాడుతూ సిజెంటా 601రకం మక్కజొన్న నాటి దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారంగా అందించాలని డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెం, ముప్పనపల్లి, గూర్రేవుల, చిట్యాల, కంతనపల్లి, ఏటూరు తదితర గ్రామాల్లో సుమారుగా 200ఎకరాల్లో వేసిన మక్కజొన్న పంట వేయగా కంకులకు గింజలు రాకుండా వట్టి బెండ్లు మిగిలాయని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి సుధాకర్, రైతు సంఘం నాయకులు కంపెల్లి సురేశ్, ఇబ్రహీంపాషా, రామారావు, రైతులు బాబు, నాగయ్య, అంజయ్య, బక్కయ్య పలువురు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 26 : మక్కజొన్న రైతులకు న్యాయం చేయాలని ఆదివాసీ నవ నిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్స నర్సింహమూర్తి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో బాధిత రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మక్కజొన్న కంపెనీ ఆర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు చేసిన అధికారులు రైతులను సైతం సమావేశానికి పిలిస్తే బాగుండేదని అన్నారు. రైతులకు నష్టపరిహారం అందించి న్యాయం చేసే విషయంలో స్థానిక ఎమ్మెల్యే, అధికార, ప్రతిపక్ష పార్టీలు స్పందించాలన్నారు. లేనిపక్షంలో త్వరలో పాదయాత్రగా ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వరకు రైతులతో కలిసి వెళ్లనున్నట్లు తెలిపారు. సమావేశంలో బర్లగూడెం, మహితాపురం, వాజేడు మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఉన్న స్తంభాన్ని తొలగించాలి

మంగపేట, ఫిబ్రవరి 26 : మండలంలోని కమలా పురం మేజర్ పంచాయతీ పరిధి వాటర్ ట్యాంకు సమీప వీధిలో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొల గించాలని స్థానికులు కోరు తున్నారు. ఇక్కడ సీసీ రోడ్డు నిర్మించే సమయంలో రోడ్డుపై ఉన్న స్తంభాన్ని తొ లగించి పక్కకు వేయాల్సి ఉండగా, స్తంభాన్ని అలాగే ఉంచి రోడ్డు నిర్మించారు. దీంతో స్థానికుల రాకపోకల కు ఇబ్బందులు పడుతున్నారు. 108లాంటి అత్యవసర వాహనాలు వచ్చే అవకాశమే లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ స్తంభం వల్ల రాత్రి పూట ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. అధికారులు స్పందించి ఇక్కడ రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డుపై ఉన్న స్తంభం

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

- ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్
- పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి..
- కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర

పోలింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 26 : నేడు (ఫిబ్రవరి 27వ తేదీన) జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌శర్మ తెలిపారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో చేపట్టిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల్లో పురుషులు 215మంది, మహిళా ఓటర్లు 114మంది, మొత్తం 329 మంది ఓటు హక్కు వినియోగించు కోవడానికి భూపాలపల్లి, మొగుళ్లపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, టేకుమట్ల, కొత్తపల్లి గోరి మండలాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయులు, పట్టభద్రులకు మహదేవపూర్, మహాముత్తారం, మల్హార్‌రావు, కాటారం, పలిమెల మండలాల్లో 5పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 64మంది పురుషులు, 19మంది మహిళలు, మొత్తం 83మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు సంబంధించిన పట్టభద్రులకు 5పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహదేవపూర్, మహాముత్తారం, మల్హార్‌రావు, కాటారం, పలిమెల మండలాల్లో ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రాల్లో 1734 మంది పురుషులు, 749 మంది మహిళలు, మొత్తం 2483 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. 27వ తేదీన ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. నాలుగు రూట్లుగా విభజించి ప్రతి రూటుకు ఒక లైజన్ అధికారి, రూటు అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఆర్డీవో రవి, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన సబ్ కలెక్టర్

మహదేవపూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను బుధవారం కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్ పరిశీలించారు. ఓటు హక్కు కల్గిన ఉపాధ్యాయులు, పట్ట భద్రులు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్, డీటీ కృష్ణ, ఆర్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు ముత్తారపు శ్రీనివాస్, మహేందర్, జీపీ సిబ్బంది ఠాకూర్ కేసర్ సింగ్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి.. ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగు, ఫిబ్రవరి26 (నమస్తే తెలంగాణ) : వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలు నేడు(గురువారం)జరుగనున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ టీఎస్ దివాకర సందర్శించారు. పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఆరు రూట్ల ద్వారా 9పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక బస్సులతో పోలింగ్ సామగ్రిని తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ, ఆర్డీవో వెంకటేశ్, ఓఎస్డీ గీతే మహేశ్‌బాబా సాహెబ్, డీఎస్పీ రవీందర్, ఎస్సై వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది..

కాటారం/వాజేడు/గణపురం : కాటారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టభద్రులు, ఉపాధ్యాయులకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది బుధవారం సాయంత్రం చేరుకున్నారు. మండలంలో 594 మంది పురుషులు, 283 మంది మహిళా పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయ ఓటర్లు పురుషులు 27, మహిళలు 13 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా 144సెక్షన్ విధించినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఆయన వెంట ప్రొసైడింగ్ అధికారి వీరస్వామి, ఆర్ఐ వెంకన్న, సిబ్బంది ఉన్నారు. వాజేడు మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోని 75వ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తహసీల్దార్ ఎస్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. మొత్తం 33 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రితో బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, స్టేషనరీతో ఎన్నికల సిబ్బంది బుధవారం సాయంత్రం చేరారు. ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో సెక్టోరియల్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని చేర్చారు. కాగా, ఈ కేంద్రంలో 59 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి,ఎమ్మార్వై దేవేందర్ ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సంపత్ రావు

వీడిన వృద్ధురాలి హత్య మిస్టరీ

- మంత్రాల నెపంతోనే దారుణం
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు
- వివర